

# మోక్ష

**శ్రీ శ్రీపాద**

"పంతులూ! వెయ్యి కాదిక, లక్ష చెప్పు;

కాని నౌకరీకోసం సిఫార్సన్న మాటమాత్రం నా దగ్గర యెత్తకు. సబ్‌జడ్జీగారు మా వియ్యంకులే కనక నా మాట కొట్టెయ్యరంటె వొప్పుకుంటాను. అయినా నేను సిఫార్సు చెయ్యను."

"దాపరికం యెందుకూ! నీ విషయమే కాదు, మా వియ్యంకుడుగారికే కాదు, ఇప్పుడే కాదు— ఎప్పుడూ, ఎవరికోసమూ, యెవరికీ సిఫార్సు చెయ్యను."

"చెయ్యకూడదని నేను నిశ్చయించుకున్నాను."

"ఒట్టే పెట్టేసుకున్నాను."

"వారం దినాలనుంచి యిందుకోసం నన్నెందరో వెళ్ళగమాట పెడుతున్నారు. మా వూరివాడే వొక బి.ఎ. వచ్చి నిన్నటల్లా నన్ను విసిగించేడు. నా శపథం ధర్మబద్ధం కాగుట. ఈ సంగతి నాచేతే వొప్పిస్తానంటూ నాతో వాగ్వాదానికే సిద్ధపడ్డాడొక కోవసీను యువకుడు; కాని నేనెవరికీ లొంగలేదు".

'వాళ్ళ కష్టసుఖాలుకూడా నేను వినిపించుకోలేదు.'

'ఖండితంగా పొమ్మనేశాను వాళ్ళని.'

'నిజమే కాని—నీ కోరిక తిరస్కరించినీన్నిన్నలా పొమ్మనలేకుండా వున్నాను నేను. నిన్ను చూసిన వేళావిశేషం యెలాంటిదోగాని, నీమీద నాకు దృఢమైన స్నిగ్ధానుభూతి యేర్పడుతోంది. ఈ పిల్లవాణ్ణి దాస్యకూపంలో పడిపోనివ్వకు' అని యెవరో నన్ను ద్బోధిస్తున్నట్టుంది గట్టిగా.

'కనక, నిన్ను వెళ్ళిపొమ్మనను. నువ్వు వెళ్ళనే వద్దు. వెడితే, యిందుకోసం నువ్వు మరివొకళ్ళ నాశ్రయిస్తావు. ఈ పట్టు పట్టు, చివరికి, ఎలిమెంటరీ స్కూలు మాస్టరీ అయినా సంపాదిస్తేగాని నువ్వాగేటట్టు లేదు.'

'కూచో, ఈపూట మనం యేకబంతిని భోజనం చేదాం, వుండిపో.'

'నీ కళ్ళల్లో చక్కని వెలుగు కనపడుతోంది. నీ మొగాన అనన్యసామాన్యమైన వర్చస్సు లాస్యం చేస్తోంది. ఇకముందు నువ్వు నాటివాళ్ళందరిలో నూ చుక్కల్లో చంద్రుడులాగ వుంటావనిపిస్తోంది నాకు. అంచేతే నిన్ను విడిచిపెట్టలేకుండా వున్నాను నేను.'

'నువ్వు నౌకరీచెయ్యడం సుతరామూ నా కిష్టంలేదు. అంత కర్మమేం నీకూ? కాకపోయినా, నీ కిప్పుడువచ్చిన గండకత్తెర యేమిటీ? కాలవకింద రెండున్నర యకరాల భూమి వుందంటున్నావు నీకు. ఏ పాతదో కొంపకూడా వుందంటున్నావు. ఇక నీకు వచ్చిన లోటేమిటోయ్? సంక్రాంతి వచ్చిందంటే, చచ్చుసంభావన, పాతిక బస్తాల ధాన్యం తెచ్చి రైతులు నీ వాకట్లో గుమ్మరిస్తారు. పొదుపుగా వాడుకోగలిగితే— వేషాలకి పోకుండా వుంటే-గుడ్డిగవ్వ సంపాదించకపోయినా, నాలుగ్గోడల మధ్యా పడివుండి నువ్వూ మీ అమ్మా గుట్టుగా కాలం గడుపుకోవచ్చు. పెళ్ళాంగారింకా రెండేళ్ళదాకా రారని నువ్వే చెబుతున్నావాయె. అయినప్పుడు, ఇలాంటి స్థితిలో, అనవసరంగా దిగాలుపడిపోయి కాళ్ళు విరగ దొక్కుకుంటా వంటావేమిటోయ్?'

'ఇరవై యేళ్ళవాడవు నువ్వు, పూటకి గతిలేని వాడిలాగ, నిక్షేపంవంటి ప్రారంభజీవితం వొకళ్ళకి తాకట్టుపెట్టి కలుషితం చేసుకుంటా నంటావేమిటోయ్?'

'ఎవడు చెప్పాడంట నీకీ సలహా!'

'నాకు తెలుసు, నువ్వేమీ ఆలోచించుకోలేదు. మొన్నటిదాకా ప్రపంచం అంటే యేమిటో యెరక్కుండా తిరిగావు. నిన్న తండ్రిలేనివాడవయిపోయావు. ఇవాళ సబ్‌కోర్టులో ఖాళీ వచ్చిందని విన్నావు, సరి, యెగబడ్డావు.'

'ఇంతే కాదూ?'

'నీ ప్రయోజనం నువ్వు చూసుకున్నావు, మరి నా ప్రతిజ్ఞ?'



౨

'స్కూలు ఫైనలు పరీక్షలో నెగ్గావు. నవయౌవనంలో ప్రవేశించావు. మనసులో వున్నది చక్కగా విప్పిచెప్పగల వాగ్ధార కనపడుతోంది నీ దగ్గర. దీనివల్ల, తరతరాలుగా సంచితమైన బ్రాహ్మణప్రతిభ నీ దగ్గిర యెంతమాత్రమూ తక్కువగా లేదని స్పష్టపడుతోంది. ఇక వున్నదల్లా వొక్కటే లోటు.'

'అది ఆత్మగౌరవం లేకపోవడం.'

'దాని కారణం, ఆత్మవిశ్వాసం కలక్కపోవడం.'

'ఆత్మజ్ఞానం అంటే యేమిటో యెరక్కనే పోవడం.'

'పోనీ, నువ్వీ స్థితికి వచ్చావుకదా నీ వూహలూ, నీ వుద్దేశాలూ, నీ కోరికలూ, నీ సంకల్పాలూ, నీ ప్రయత్నాలూ, నీ దీక్షలూ దీని కంతవరకూ కారణాలో యెప్పుడయినా ఆలోచించుకున్నావా ?'

'నేను' 'నాది' అనే భావాలు ఆదినుంచీ వుంటాయి మనిషికి. అయితే నీ 'అహం'కారానికి గల సత్తా యేపాటిదో, నీ 'మమ'కారానికి గల దార్ఢ్యం యెంతటిదో యెప్పుడయినా చర్చించుకున్నావా నువ్వు ?'

'ఐహికజీవితం జయావహంగా గడుపుకోవాలంటే ఆత్మజ్ఞానం యెంత అగత్యమైనదో అంతమంది గురువులయినారు కదా, వొక్కరయినా చెప్పారా నీకు ?'

'మీ నాయన అయినా చెప్పగలిగాడా ?'

'ఊహుఁ'

'నువ్వే కాదు, నీవంటి వేలాదీ లక్షలాదీ యువకులు ఇలాగ తప్పుదారిలో పడిపోడానికి, అదిగో, అక్కడే పుట్టింది హేతువు.'

'విజాతీయవిజ్ఞానబోధవల్ల రుచి మారిపోయిందే అనుకో. దానివల్ల స్వజాతీయవిజ్ఞానం లోపభూయిష్ఠంగా కనపడుతోందే అనుకో. పోనీ, విజాతీయతలో వుండుకున్న విశిష్టత యేమయినా బోధపడిందా మనవాళ్ళకి ? బుద్ధికి ఆ సంస్కారం అంటిందా ? ఆ విజాతీయుల సత్తా యేమాత్రమయినా సంక్రమించిందా ?'

'దృక్పథం అయినా సరిగా మారిందా ?'

'అసలు వుద్దేశం యేమయినా—యే విషయం తెలుసుకోవాలన్నా అడ్డు లేకుండా సమస్త పరిభాషలతోటీ ఇంగ్లీషుభాష పూర్ణంగా నేర్పించే ప్రభుత్వం ? ఏ విషయమై కావాలన్నా అపారమైన వాఙ్మయం వుండే ఆ భాషలో ? సర్వతోముఖమైన ఆ జాతి క్రమవికాసం యెలా సాధ్యపడిందో వివరించే చరిత్రగ్రంథాలు వేలూ లక్షలూ వున్నాయే ఆ భాషలో ? మన యింగ్లీషు విద్యావంతు లెంతమంది కళ్ళతో అయినా అవి చూస్తున్నారు ? మన యింగ్లీషు విద్యావంతు లెంతమందికి మన దౌర్భాగ్యదశ అవగాహన అయింది ? మన యింగ్లీషు విద్యావంతు లెంతమంది అందు కావేదన పొందుతున్నారు ?'

'కనకనే మనవాళ్ళకి దాస్యప్రీతి ఏ.బీ.సీ.డీలు వచ్చాయంటే చాలు నౌకరీమీదికి పోతుంది చూపు.'

'నౌకరీకోసమే అసలు చదువు ప్రారంభించడం'

"వర్ణధర్మం యేమిటీ ?" అన్న ఆలోచన లేదు. "కుటుంబ సంప్రదాయం యెలాంటిదీ ?" అన్న విచారణ లేదు. చదివిన శాస్త్రాలవల్ల కలిగిన ప్రయోజనా లేమిటో అది గుర్తులేదు. రుచి అసలే లేదు"

"కళాశాల విడిచింది మొదలు, ఇక వొక్కటే ధోరణీ "నౌకరీ" "నౌకరీ" "నౌకరీ" అని."

"ఈ వింత గమనించావా ? మునసబుకరణాల కొడుకులకూ నౌకరీయే కావాలి. తహసీల్దారు కొడుక్కీ, కలెక్టరు కొడుక్కీ, గవర్నరు కొడు

ఉద్యోగం ఊడినా....




"ఏమిరా! ఉద్యోగం పోయినదగ్గరనుంచీ ఉద్యోగం ఉన్నప్పటికంటె ఎక్కువగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నావ్ ?"

"ఏం చెప్పమంటావురా! ఉద్యోగంచేసిన పది రోజులజీతం రాబట్టుకోడానికి రెండునెల్లబట్టీ ఆఫీసుకి వస్తూ పోతూ యిలా తిరుగులాడుతున్నాను."

---

క్కీ నౌకరీయే కావాలి, అగ్రహారీకుని కొడుక్కీ మొఖాసాదారు కొడుక్కీ నౌకరీయే కావాలి. జమీందారు బిడ్డకాకా యెందుకూ, జమీందారుకే నౌకరీ కావాలి. ప్రధానులు కొడుక్కీ, శాస్త్రి కొడుక్కీ నౌకరీయే కావాలి. కరణం కొడుక్కీ, పెద్దకాపు కొడుక్కీ నౌకరీయే కావాలి. చాకలి, మంగలి, తలారి వీళ్ల కొడుకులకీ నౌకరీయే కావాలి. వంటబ్రాహ్మడు కొడుక్కీ, పురోహితుడి కొడుక్కీ నౌకరీయే కావాలి. పదిమంది యిళ్ళల్లో, భోజనానంతర సలహుది చేస్తూ పొట్టపోసుకునే వితంతువు కొడుక్కీ నౌకరీయే కావాలి."

"చదువుకోసమే కష్టపడితే ముష్టివాడి కొడుక్కీ నౌకరీయే కావాలి, మరోటి పనికిరాదు."

"ఇన్ని తరహాలవాళ్లూ ముసురుకోడంవల్ల, చివరికి, ఈ నౌకరీకి "ఉద్యోగం" అని ముద్దుపేరు."

"గవర్నరు భార్యా, తన భర్త ఉద్యోగస్థుడనే చెప్పుకుంటుంది, వెట్టివాని పెళ్ళామూ తన పెనిమిటి ఉద్యోగస్థుడనే చెప్పుకుంటుంది."

"ఈ వ్యామోహం యెంతవరకూ వెళ్ళిందో తెలుసా ? తల్లి, తన కొడుక్కి నౌకరీయే కావాలని కోరుకుంటూ వుంటుంది, అత్తగారు, తన అల్లుడు నౌకరీ చేస్తూ వుంటేనే అతనితో సంబరపడుతూ మాట్లాడుతూ వుంటుంది. కన్యక, తనని పెళ్ళాడేవాడు నౌకరీ చేస్తూవుంటేనే మురిసిపోతుంది. పిల్లలు, తమ తండ్రి నౌకరీ చేస్తూవుంటేనే "ఫలానాఆయన బిడ్డలం'' అని వెన్నువిరుచుకు తిరుగుతారు."

"కారణం ?"

"ఒకటి:—రాజ్యాంగం ప్రజల చేతుల్లో లేకపోవడం. అంచేత, గొప్ప పండితుడూ, మహాకవీ, అఖండ శాస్త్రవేత్తా, పెద్దగాపూ, కోట్లకు పడగలెత్తిన వణిక్ఛిఖామణీ, సాటిలేని పారిశ్రామికుడూ, చివరికి, పత్రికా సంపాదకుడూ కూడా దలాయత్కి నా యెదుట చెప్పడానికి వల్లకాదు, "దాసోహ"మ్మనవలసిందే. అక్రమమైన యీ అధికార దర్పం చూసే ప్రతీ ఏ. బీ. సీ. డీ కూడా నౌకరీకే యెగబాకడం."

"రెండు:—ఫలితం విషయమై తన కేమీ పూచీ లేకపోవడం, సాధ్యమైనంతవరకూ వొళ్లు దాచుకోడానికి వీలుండడం. "యజమాని యేమంటే యేమి పోయింది, నెల తిరిగేటప్పటికి జీతం డబ్బులు చేతిలో పడతాయి గదా" అనే సిగ్గుమాలినతనం ముదిరిపోవడం.''

''వృత్తులు నీచాలు'' అన్న భావం అస్థిని పట్టిపోవడంవల్ల వచ్చిన ఘట్టమునకి యిది."

''స్వరాజ్యం నా జన్మహక్కు'' అని ఘోషించే జాతి వుండవలసిన యోగ్యత యిదేనా ? ఆధ్యాత్మికదృష్టే జీవంగా గల జాతి కనపరచవలసిన విశిష్టత యిదేనా ?"

---

నందవాణి *